ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 351 బుధవారం 18-12-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## స్పోర్ట్స్ వర్సిటీ బిల్లుకు శాసనసభ ఆమోదం

### యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్‌వర్సిటీ బిల్లుకు ఆమోదం

- లగచర్ల ఘటనపై చర్చకు విపక్షాల పట్టు - నల్లచొక్కాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్..

- ఎఫ్ఆర్బీఎమ్ రుణాలపై సభలో రగడ - నిరసనల మధ్య శాసనసభ నేటికి వాయిదా



**హైదరాబాద్,డిసెంబర్ 17:** తెలంగాణ శాసనసభ మూడు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య ఈ బిల్లులకు ఆమోదం తెలిపింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండా బిల్లులను ఆమోదించారు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది. లగచర్ల రైతుకు సంకెళ్ల వేయడంపై చర్చ జరపాలని డిమాండ్ చేసింది. వాయిదా తీర్మానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నిరసనల మధ్యే శాసనసభ మూడు బిల్లులను ఆమోదించింది. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఆ తర్వాత సభ నేటికి వాయిదా పడింది. ఎఫ్ఆర్బీఎమ్ రుణాలపై సభలో రగడ చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం అసెంబ్లీ మొదలవగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్బీఎమ్ రుణాలపై మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని భట్టి తెలిపారు. అయితే భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై హరీష్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది అవాస్తవమన్నారు. రూ.51 వేల కోట్ల అప్పు చేశామని ఒప్పుకున్నారన్నారు. ఇవాళ మరో రూ.3 వేల కోట్ల అప్పు తీసుకున్నారని.. ఒక్క ఏడాదిలో లక్షా 27వేల కోట్ల అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రూ.4 లక్షల కోట్ల అప్పులు చేశామని చెప్పుకొచ్చారు. గోరంతను కొండత చేసి గ్లోబల్స్ ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని హరీష్ మండిపడ్డారు. ఆదాయాన్ని సమకూర్చడంలో కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉందని.. హామీలను నెరవేర్చడమం పెద్ద సమస్యే కాదని ఎన్నికల ముందు భట్టి విక్రమార్క చెప్పారని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చాక ఏడాది అయింది హామీలు నెరవేర్చమని అడిగితే అప్పుల పేరు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ఏడు లక్షల కోట్లు అని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం అంతా తప్పు అని సభ ద్వారా చెబుతున్నట్లు మాజీ మంత్రి తెలిపారు.అయితే హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రి భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను బీఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. అప్పులపై చర్చ జరగాలనే శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. "అప్పులపై చర్చకు మేం సిద్ధం.. బీఆర్ఎస్ సిద్ధమా?" భట్టి సవాల్ విసరగా.. అందుకు మాజీ మంత్రి హరీష్ రావు సై అన్నారు. భట్టి సవాల్‌ను స్వీకరిస్తున్నామని.. అప్పులపై చర్చకు సిద్ధమని హరీష్ రావు ప్రకటించారు. మరోవైపు రేవంత్ ప్రభుత్వంపై తాము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ అనుమతించాలని సభలో హరీష్ రావు కోరారు. ఇప్పటికిప్పుడు అప్పులపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. సమావేశాలు ముగిసేలోపైనా అప్పులపై చర్చించాలని పట్టుబడ్డారు. ప్రభుత్వం చెప్తున్న అప్పులకు, వాస్తవ అప్పులకు తేడా ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌పై భట్టి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ సభ్యులా మాపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చేది. బీఏసీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. గడిచిన పదేళ్లు బీఏసీ ఎలా నిర్వహించారో మర్చిపోయారా? గతంలో పాటించిన నిబంధనలే ఇప్పుడూ పాటించాలి కదా ఎవరైనా రూల్స్ బుక్ ప్రకారమే నడవాలి" అని మంత్రి భట్టి వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన బీఆర్ఎస్ నేతలు నీతులు మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు ఉన్నాయని.. ఆ బిల్లులు పెండింగ్‌లో పెట్టింది బీఆర్ఎస్ అని వ్యాఖ్యలు చేశారు. 40 వేల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిందని తెలిపారు. ప్రతి గింజా తామే కొంటామని సివిల్ సప్లయ్‌లో 18 వేల కోట్ల బకాయిలు పెట్టారన్నారు. హరీష్ రావుకు ఎప్పుడు నిజాలు మాట్లాడే అలవాటు లేదని.. హరీష్ రావు అబద్ధాలు చెబితే అలవాటులో పొరపాటు అనుకున్నామన్నారు. శాసనసభ వ్యవహారాల మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా అబద్ధాలు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. " అప్పుల విషయంలో ప్రభుత్వం చాలా క్లారిటీగా ఉంది. చేసిన అప్పులను దాచే పరిస్థితి లేదు. నిజాలు చెప్తే ప్రివిలేజ్ మోషన్ అంటే ఊరుకోవాలా? ప్రతి ఆరు నెలలకు ఒకసారి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మైండ్ పోతుంది. ప్రజలు ఎన్నిసార్లు తిరస్కరించిన వాళ్లలో మార్పు రావడం లేదు. అప్పులు ఆస్తుల విషయంలో చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. హరీష్ రావు సవాళ్లు స్వీకరిస్తున్నాను చర్చకు నేను రెడీ" అని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల చొక్కాలు, చేతులకు బేడీలతో అసెంబ్లీకి వచ్చారు. లగచర్ల రైతులకు బేడీలు వేసినందుకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వినూత్నంగా అసెంబ్లీకి వచ్చారు. రైతులకు బేడీలు వేస్తారా అంటూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. తెలంగాణ శాసనసభ సమావేశాలు అధికార కాంగ్రెస్ సభ్యులు వర్సెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులుగా కొనసాగుతున్నాయి. వికారాబాద్ జిల్లా లగచర్లలో రైతుల అరెస్ట్ ఘటనపై సభలో చర్చకు బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. చర్చకు బీఆర్ఎస్ ఇచ్చిన పిటిషన్ ను స్పీకర్ ప్రసాద్ కుమార్ తోసిపుచ్చారు. మరోవైపు వాయిదా తీర్మానాల కోసం బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేసినా ప్రయోజనం లేకపోయింది. విపక్షాల నిరసనల మధ్య తెలంగాణ అసెంబ్లీ 3 కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులతో పాటు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లులను రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది.

## లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

### బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

**129వ రాజ్యాంగ సవరణ ద్వారా సభలోకి బిల్లు**

**ఓటింగ్ కోరిన విపక్ష సభ్యులు**

**స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్**

**అనుకూలంగా 269, వ్యతిరేకంగా 198 ఓటు**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** కేంద్ర మంత్రి, తెలుగు దేశం పార్టీ సభ్యుడు పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ బిల్లును స్వాగతిస్తున్నట్టు తెలిపారు. జాతి నిర్మాణానికి ఈ బిల్లు దోహద పడుతుందని చెప్పారు. కాగా.. ఈ బిల్లును ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పలువురు సభ్యులు మాట్లాడుతూ.. ఈ బిల్లు ఆమోదం పొందితే కేంద్ర ఎన్నికల సంఘానికి మరిన్ని అధికారాలు ఇచ్చినట్టేనని తెలిపారు. అధికార పక్షానికి సభలో మూడింట రెండు వంతుల మంది సభ్యుల మద్దతు లేనప్పుడు ఈ బిల్లును ఎలా తీసుకువస్తారని ప్రశ్నించారు. ప్రధానంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిం ది. వచ్చే ఏడాది ఈ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తృణమూల్ సభ్యులు వ్యతిరేకించడం గమనార్హం. అయితే.. ఎన్డీయే కూటమిలోని జేడీయూ, జేడీఎస్ నాయకులు మౌనంగా ఉన్నారు. ఇక, బీజేపీ సభ్యులు మాత్రం ప్రతిపక్షాల వైఖరిని ఎండగట్టారు. ప్రతి బిల్లును అడ్డుకుంటున్నారని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. దీనిపై చర్చ సాగుతుందని.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని బీజేపీ సభ్యులు తెలిపారు. అయితే.. అసలు సభలో అధికార పక్షానికి బలం లేనప్పుడు.. ఈ బిల్లును తీసుకురావడంలో ఔచిత్యం ఏంటని కాంగ్రెస్ సభ్యులు నిలదీశారు. మొత్తంగా లోక్‌సభలో పెద్ద ఎత్తున దుమారం రేగింది. ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఎన్డీయే మిత్ర పక్షాలు ఈ బిల్లులకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. కానీ ఈ జమిలి బిల్లును కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయి చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది. ఓటింగ్?కు ముందు జమిలి బిల్లుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. "129వ రాజ్యాంగ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం. రాజ్యాంగ మౌలిక స్వరూపంపై దాడి చేస్తున్న ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్నాం" అని కాంగ్రెస్ సభ్యుడు మనీశ్? తివారీ స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌కు విరుద్ధంగా బిల్లులను ప్రవేశపెట్టారని ఆయన మండిపడ్డారు. "రాజ్యాంగ సవరణ బిల్లు దేశ ఎన్నికల ప్రక్రియనే సమూలంగా మార్చివేస్తుందని, దీనిపై చర్చ జరగాలని" ఆర్ఎస్పీ సభ్యుడు ప్రేమచంద్ర పట్టుబట్టారు."ఏకకాల ఎన్నికల బిల్లు ద్వారా రాజ్యాంగ విధ్వంసానికి పాల్పడుతున్నారు" అని సమాజ్‌వాదీ నేత ధర్మేంద్ర యాదవ్ ఆరోపించారు. జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారి తీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. "జమిలి ఎన్నికలంటే రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమే" అని టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు.

## తుఫాన్ బీభత్సానికి మాయట్ అతలాకుతలం

### ఆదుకునేందుకు సిద్ధమని ప్రధాని మోడీ ప్రకటన

**న్యూఢిల్లీ,డిసెంబర్17:** తుపాను ధాటికి ఫ్రాన్స్‌కు చెందిన ఓవర్సీస్ ప్రాంతమైన మాయోట్ దీవులు అతలాకుతలమయ్యాయి. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విపత్కర సమయంలో ఫ్రాన్స్‌కు భారత్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైన మేర సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. తన ఆలోచనలన్నీ బాధిత కుటుంబాలపైనే ఉన్నాయని అన్నారు. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ సారథ్యంలో ఈ విషాదాన్ని ఫ్రాన్స్ అధిగమిస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఆఫ్రికాఖండంలోని మొజాంబిక్ ఛానల్‌లో ఈవులుంటాయి. హిందూ మహాసముద్రంలోని మయోట్ దీవుల్లో చిడో తుపాను సోమవారం బీభత్సం సృష్టించింది. తుపాను దాటికి దీవి మొత్తం చిగురుటాకులా వణికిపోయింది. గడిచిన వందేళ్లలో ఈ స్థాయిలో తుపాను రావడం ఇదే తొలిసారి. తుపాను తీవ్రత తెలుసుకున్న ఫ్రాన్స్ ఆగమేఘాల మీద సహాయక చర్యలు ముమ్మరం చేసింది. అక్కడున్న వారిని రక్షించేందుకు నౌకలను, మిలటరీ హెలికాప్టర్లను రంగంలోకి దింపింది. మీడియా నివేదికల ప్రకారం మరణాలు వేల సంఖ్యలోనే ఉండొచ్చని అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## ఎన్‌టీఏ 2025 పరీక్షల్లో అనేక విప్లవాత్మక మార్పులు

**ఉన్నత విద్యా సంస్థలకు ప్రవేశ పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం**

**ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించదు**

**భవిష్యత్‌లో కంప్యూటర్ అడాప్టివ్ టెస్ట్, టెక్ ఆధారిత పరీక్షలు**

**నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తాం**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** ఎన్‌టీఏ 2025 పరీక్షల్లో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ఎన్‌టీఏ 2025 నుంచి ఉన్నత విద్యా సంస్థలకు ప్రవేశ పరీక్షలు మాత్రమే నిర్వహిస్తుందని, ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నుంచి నీట్-యూజీ పరీక్షను పెన్-పేపర్ విధానంలో నిర్వహించాలా లేదా ఆన్‌లైన్‌లో నిర్వహించాలా అనే అంశంపై ఆరోగ్య మంత్రిత్వ శాఖతో చర్చిస్తున్నామని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. భవిష్యత్‌లో కంప్యూటర్ అడాప్టివ్ టెస్ట్, టెక్ ఆధారిత ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం చూస్తోందని ఆయన అన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని కూడా 2025లో పూర్తిగా ప్రక్షాళన చేస్తామని చెప్పారు. కొత్తగా 10 పోస్టులు సృష్టిస్తామని తెలిపారు. "ఎన్‌టీఏ కేవలం ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంట్రన్ పరీక్షల నిర్వహణకే పరిమితం అవుతుంది. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షలు నిర్వహించబోదు. కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ)-యూజీని ఏడాదికి ఒకసారి నిర్వహిస్తాం. జీరో ఎర్రర్ టెస్టింగ్ ఉందని నిర్ధరించడానికి ఎన్‌టీఏ పనితీరులో అనేక మార్పులు ఉంటాయి" అని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యానించారు. ఈ ఏడాది నీట్ పరీక్ష పేపర్ లీక్ అవ్వడం,



ఇతర అవాంతరాల కారణంగా పలు పరీక్షలు రద్దవ్వడం వల్ల ఎన్‌టీఏను పూర్తిగా ప్రక్షాళన చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఉన్నత స్థాయి ప్యానెల్ సిఫార్సు మేరకు తాజాగా సంస్కరణలు తీసుకొచ్చింది. ఎన్‌టీఏను కేవలం ప్రవేశ పరీక్షల నిర్వహణకే పరిమితం చేసింది.

## తెలంగాణలో అధికంగా చలి తీవ్రత

**ఆదిలాబాద్ లో కనిష్ఠంగా 6.2 డిగ్రీల ఉష్ణోగ్రత**

**మరో రెండు రోజుల పాటు శీతల గాలులు వీచే అవకాశం**

**హైదరాబాద్,డిసెంబర్ 17:** తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలులతో ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి పడిపోయాయి. తెలంగాణలో మరో రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలోని ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో...ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పలు ప్రాంతాల్లో కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడనం రానున్న 2 రోజుల్లో మరింత బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉదయం వేళల్లో పొగమంచు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల ఈశాన్య దిశలో చలిగాలులు గంటకు 2-6 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ లో ఇవాళ గరిష్ఠ ఉష్ణోగ్రత 29.6 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 11.9 డిగ్రీల సెల్సియస్ నమోదు అయినట్లు వాతావరణ అధికారులు తెలిపారు. గాలిలో తేమ 65 శాతంగా పేర్కొన్నారు. తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉంది. ఆదిలాబాద్ లో కనిష్ఠంగా 6.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయిందని వాతావరణ కేంద్రం తెలిపింది. పటాన్ చెరులో 7 డిగ్రీలు, మెదక్ లో 7.5, రాజేంద్ర నగర్ లో 8.5 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

## అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ

**- ఈ-కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమే - దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి**

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు**


**హైదరాబాద్,డిసెంబర్ 17:** అసెంబ్లీ సమావేశాలను 15 రోజులు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని సమస్యలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ అని పేర్కొన్నారు. ఈ - కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు. దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల రైతులనే కాదు.. సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారిని కూడా అరెస్టు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. సోషల్‌మీడియాలో పోస్టులు పెడితే పీడీ యాక్ట్ పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. కొడంగల్ రైతులు కూడా రేవంత్ రెడ్డికి ఓటేశామని బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. పట్నం నరేందర్ రెడ్డి, లగచర్ల రైతులను అరెస్టు చేసి 35 రోజులైందని తెలిపారు. నాంపల్లి కోర్టులో లగచర్ల రైతులు, పట్నం నరేందర్ రెడ్డి కేసులపై వాదనలు ముగిశాయని చెప్పారు. మనకు అనుకూలంగా తీర్పు రాకుంటే హైకోర్టు, సుప్రీంకోర్టుకు కూడా వెళదామని స్పష్టం చేశారు. లగచర్ల రైతులకు న్యాయం జరిగేవరకు సర్కార్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని తుక్కుతుక్కుగా ఓడించే సత్తా పట్నం నరేందర్ రెడ్డికి ఉందని కేటీఆర్ తెలిపారు. నరేందర్ రెడ్డి గుండె ధైర్యానికి సెల్యూట్ చేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి ఏడాది కింద రాష్ట్రమంతటా తిరిగి దొంగ హామీలు ఇచ్చారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై చర్చకు ఎక్కడికైనా సిద్ధమని స్పష్టం చేశారు.

## జమిలితో దేశాభివృద్ధికి బాటలు

**తరచూ ఎన్నికలతో ప్రజల్లో విసుగు**

**మాజీ రాష్ట్రపతి కోవింద్ వ్యాఖ్య**

**కోల్‌కతా,డిసెంబర్17:** జమిలి ఎన్నికల ద్వారా తరచూ ఎన్నికలు జరిగే అవకాశం ఉండదు కనక దేశాభివృద్ధికి దోహదపడుతుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకేసారి ఎన్నికల ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల పక్రియకు అది మరింత ఊతమిస్తుందన్నారు. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కోల్‌కతాలో ఓ ఆదివాసి సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఆయన.. ఏటా ఓట్ల కోసం వచ్చే నేతలతో ఓటర్లు విసిగిపోయారని, తరచూ అటువంటి పరిస్థితి కోరుకోవడం లేదన్నారు. జమిలి బిల్లు పార్లమెంటుకు వచ్చిన తరుణంలో కోవింద్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'జమిలి ప్రతిపాదన 2029-30లో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చిన తర్వాత.. ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ఏటా పోలింగ్ బూత్‌లకు వెళ్లాల్సిన పని ఉండదు. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రస్తుతమున్న జీడీపీకి అదనంగా మరో 1.5శాతం పెరుగుతుంది. ఒకవేళ ఇదే జరిగితే జీడీపీ 10శాతం పెరగడానికి ఎక్కువ సమయం పట్టదు. దాంతో ప్రపంచంలోనే మూడు, నాలుగో ఆర్థిక శక్తిగా మన దేశం నిలుస్తుంది' అని మాజీ రాష్ట్రపతి పేర్కొన్నారు.ఎన్నికల ఈ పక్రియకు ఏకకాల ఎన్నికలు మరింత ఊతమిస్తాయని మాజీ రాష్ట్రపతి పేర్కొన్నారు. నేతలు ఏటా ఓట్లు అడగాల్సి వస్తే.. అభివృద్ధికి సంబంధించిన హామీలు ఎందుకు అమలు చేయలేదు అన్న ప్రశ్నకు ప్రజలకు సమాధానం ఇవ్వాలన్నారు. ఇలా ప్రతిసారి ఎన్నికలు జరగడం వల్ల పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు ఓటర్లు కూడా విముఖత చూపిస్తారని చెప్పారు. జమిలి నివేదికపై మాట్లాడుతూ.. ఉన్నతస్థాయి కమిటీ ఛైర్మన్‌గా అనేక రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమైన విషయాన్ని కోవింద్ గుర్తుచేసుకున్నారు. మొత్తంగా వీటికి సంబంధించి 18వేల పేజీల నివేదిక ప్రస్తుతం అందరికీ అందుబాటులో ఉందన్నారు. ఎలాంటి గ్రంథాలయాలకు వెళ్లకుండానే ఒకే ఒక్క మౌజ్ క్లిక్‌తో వాటన్నింటినీ చూడొచ్చన్నారు.



# క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

## వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి





**తొలి సమయం హన్మకొండ, డిసెంబర్ 17**

క్రీడలలో రాణించేలా క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం హనుమకొండ జేఎన్ఎస్ లో చీఫ్ మినిస్టర్స్ కప్ -2024 జిల్లా స్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో వివిధ క్రీడాంశాలలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారులు, క్రీడలలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర బడ్జెట్లో రూ. 375 కోట్లను కేటాయించారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు అనేవి సహజమని అన్నారు. క్రీడల్లో పాల్గొని స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభతో హనుమకొండ జిల్లా పేరును నిలబెట్టాలన్నారు. వరంగల్ జిల్లాతోనూ పోటీపడాలన్నారు. వివిధ క్రీడల్లో క్రీడాకారులు రాణించి హనుమకొండ జిల్లా పేరును తెలంగాణ రాష్ట్రంలో మార్మోగేలా తీసుకురావా లన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాగా క్రీడాకారులను మేయర్ తదితరులు పరిచయం చేస్తున్నారు. హ్యాండ్ బాల్ ఆడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను మేయర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడాఅధికారి అశోక్ కుమార్, పాల్గొన్నారు.

# ఏపీలో పేపర్ లీక్ కలకలం

### - ఆన్ లైన్ లో మ్యాథ్స్ పేపర్ - అప్రమత్తమైన విద్యాశాఖ.. పరీక్ష రద్దు - ఘటనపై విచారణ చేపట్టిన విద్యాశాఖ

**కాకినాడ,డిసెంబర్ 17**

రాష్ట్రంలో పేపర్ లీక్ కలకలం రేపింది. దీంతో ఆ పరీక్షను రాష్ట్ర విద్యాశాఖ రద్దు చేసింది. రద్దు చేసిన ఆ పరీక్షను ఈనెల 20 నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో విద్యార్థులు ఆవేదనకు గురయ్యారు. పరీక్షా ప్రశ్నపత్రాలు యూట్యూబ్‌లో వెలుగులోకి వచ్చాయి.పదో తరగతి అర్ధ సంవత్సర (సమ్మేటివ్) పరీక్ష పేపర్లు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైయ్యాయి. దీంతో సోమవారం జరగాల్సిన మ్యాథ్స్ పరీక్ష ప్రారంభానికి గంట ముందే ఆన్ లైన్ లో ప్రత్యక్షమైంది. దీంతో పాఠశాల విద్యాశాఖ అన్ని తరగతుల పరీక్షలను రద్దు చేసింది. రీజనల్ జాయింట్ డైరెక్టర్లు (ఆర్‌జేడీ), జిల్లా విద్యా శాఖ అధికారులు (డీఈవో)లకు వాట్సాప్‌లో మెసేజ్ పంపించి పరీక్షలను నిలిపివేసింది. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ వి.విజయరామ రాజు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు నిర్వహించాల్సిన గణితం పరీక్షలను రద్దు చేశారు. వెంటనే తీసుకోవల్సిన చర్యలు, సమ్మేటివ్-1 మ్యాథమెటిక్స్ పరీక్షను వెంటనే వాయిదా వేయండి. ఈ మేసేజ్‌ను అన్ని స్కూల్స్‌కు పంపండి. సమాధానాలతో మ్యాథమెటిక్స్ పరీక్ష ప్రశ్నాపత్రం యూట్యూబ్‌లో సర్క్యులేట్ అవుతోంది. అలాగే వాట్సయాప్, టెలిగ్రామ్‌లోనూ కూడా సర్క్యులేట్ అవుతోంది. రాష్ట్ర స్థాయిలో దీనిని తీవ్రమైన అంశంగా తీసుకున్నాం. ఈ మెసేజ్‌ను అన్ని స్కూల్స్‌కు పంపండి. రేపటి ప్రశ్నపత్రం పంపిణీకి చాలా తీవ్రమైన చర్యలు తీసుకోండి అని మెసేజ్‌లో రాసి ఉంది. అయితే సీల్డ్ కవర్‌లో ఎంతో పకడ్బందీగా అత్యంత రక్షణలో ఉండే పరీక్ష పత్రాలు రెండు రోజుల క్రితమే యూట్యూబ్‌లో లీకైంది. అయితే పేపర్ ఎలా లీకైందో ఇప్పటి వరకు తెలియలేదు.

అయితే రద్దు చేసిన లెక్కల పరీక్షను ఈనెల 20న నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ అధికారులను ఆదేశించింది. పేపర్ లీక్ వ్యవహారంలో విద్యా శాఖ నిర్లక్ష్యం స్పష్టం చేస్తోంది. సీల్డు కవర్‌లో ఉంచాల్సిన పేపర్లను ఓపెన్‌గా ఉంచినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఫార్మెటివ్, సమ్మేటివ్-1 అసెస్‌మెంట్ల పరీక్ష పేపర్లు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ (ఎంఈవో) (మండల రిసోర్సు సెంటర్ల)ల్లో భద్రపరుస్తారు. పరీక్ష జరిగిన రోజు ఉదయం సంబంధిత పాఠశాల పరీక్ష ఇన్‌చార్జి ఉపాధ్యాయుడు వెళ్లి ఉదయం, మధ్యాహ్నం జరిగే పరీక్షా పేపర్లను ఎంఈవో నుంచి తీసుకుని తమతమ పాఠశాలకు తీసుకెళ్తారు. అక్కడ ఉపాధ్యాయుల సమక్షంలో సీలు తెరుస్తారు. ఇలా పకడ్బందీ వ్యవస్థ ఉన్నప్పుడు పరీక్ష పేపర్లు యూట్యూబ్‌లో ప్రత్యక్షం కావడం కలకలం సృష్టించింది. డిసెంబర్ 9 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒకటి నుంచి పదో తరగతి వరకు సమ్మేటివ్-1 పరీక్షలు జరుగుతాయని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ ప్రకటించింది. అయితే వివిధ కారణాలతో పరీక్షలు డిసెంబర్ 11 నుంచి ప్రారంభమైయ్యాయి. ఇప్పటి వరకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ పేపర్ల పరీక్షలు పూర్తి అయ్యాయి. మేథ్స్ పేపర్ జరగాల్సి ఉండగా దాన్ని రద్దు చేశారు. దాన్ని ఈనెల 20న (శుక్రవారం) నిర్వహించనున్నారు. అయితే పేపర్ లీక్ కావడం వ్యవహారంతో దిద్దుబాటు చర్యలకు విద్యా శాఖ ఉపక్రమించింది. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నపత్రాలను భద్రపరిచేందుకు చర్యలు తీసుకుంది. ఇక నుంచి ఏ రోజుకు ఆ రోజే ప్రశ్నా పత్రాలు తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ ప్రశ్నాపత్రాలకు కస్టోడియన్లగా మండల విద్యా శాఖ అధికారులు (ఎంఈవో)లు ఉంటారని రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ వి.విజయరామ రాజు ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీలో మొదలైన అనర్హుల పెన్షన్ల రద్దు

### - రాష్ట్ర వ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టులో చేపట్టిన తనిఖీలు - 10వేల పెన్షన్లలో 563మంది అనర్హులను గుర్తింపు

**అమరావతి,డిసెంబర్17:** ఏపీలో అనర్హులకు పెన్షన్ల రద్దు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు సెర్ప్ సీఈఓ వీరపాండియన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టులో చేపట్టిన తనిఖీల్లో మొత్తం 10వేల పెన్షన్లలో 563మంది అనర్హులను గుర్తించారు. ఆ పెన్షన్లను రద్దు చేయాలని ఆదేశించారు. అర్హులకు మాత్రమే పెన్షన్లు అందాలనే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయంలో భాగంగా డిసెంబర్ 9,10 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక పెన్షన్ల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో పెద్ద సంఖ్యలో అనర్హులను గుర్తించారు. దాదాపు 11వేల పెన్షన్లను తనిఖీ చేస్తే అందులో 563మంది అర్హత లేకున్నా పెన్షన్లు అందుకుంటున్నట్టు తనిఖీ బృందాలు గుర్తించాయి. అనర్హుల పెన్షన్లను తక్షణం నిలిపివేయాలని కలెక్టర్ల సదస్సుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో దాదాపు 6లక్షల మంది అనర్హులు పెన్షన్లు అందుకుంటున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు పెన్షన్లను జారీ చేస్తున్నట్టు, అర్హులకు మాత్రమే వాటిని అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో అనర్హులుగా గుర్తించిన వారి పెన్షన్లను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెన్షన్లను పొందడానికి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించిన నేపథ్యంలో అనర్హులను తొలగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనర్హుల జాబితాలను ఎంపిడిఓ, మునిసిపల్ కమిషనర్ల లాగిన్‌లలో అందుబాటులో ఉంచారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా అనర్హులకు నోటీసులు జారీ చేయాలని, నిర్దిష్ట గడువులోగా వారి నుంచి సమాధానాలు తీసుకోవాలని పేర్కొన్నారు. నోటీసులు అందుకోని వారి పెన్షన్లను చెల్లించకుండా నిలిపివేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనర్హులకు పెన్షన్ల చెల్లింపు వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల సమావేశంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెన్షన్లను గుర్తించడంపై రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పైలట్ సర్వేలో నకిలీ పెన్షన్లను గుర్తించారని, రాష్ట్ర వ్యాప్తంగా 6లక్షల మంది అనర్హులకు పెన్షన్లు చెల్లిస్తుండొచ్చని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్యమంత్రికి వివరించారు. పెన్షన్ల జారీ చేసే సమయంలో ఉద్దేశపూర్వకంగా అనర్హులను చేర్చేశారని వివరించారు. దీంతో ముఖ్యమంత్రి మూడునెలల్లో అనర్హులను గుర్తించే ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. పెన్షన్ల తనికీ పూర్తైన తర్వాత తాను మరోసారి కనీసం 5శాతం పెన్షన్లను ర్యాండమ్ తనిఖీ చేయిస్తానని హెచ్చరించారు. అందులో కూడా అనర్హులు బయటపడితే కలెక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని, మూడు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని ఆదేవించారు. ఎన్టీఆర్ భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 64లక్షల మందికి ప్రతి నెల పెన్షన్లు చెల్లిస్తోంది. సామాజిక పెన్షన్లలో వృద్ధులకు రూ.4వేలు చెల్లిస్తుండగా ఇతర క్యాటగిరీల్లో వివిధ మొత్తాలను చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో నకిలీ పెన్షన్లపై ఫిర్యాదులు రావడంతో పైలట్ ప్రాజెక్టు కింద రెండు రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో క్లస్టర్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో దాదాపు 500మంది అనర్హులుగా కమిటీలు గుర్తించాయి. రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల కేటగిరీలో పెద్ద సంఖ్యలోఅనర్హులు పించన్లు పొందుతున్నట్టు సెర్ప్ అధికారులు భావిస్తున్నారు. వికలాంగులకు రూ.15వేల వరకు పెన్షన్ చెల్లస్తున్నారు. వితంతువుల విభాగంలో కూడా బోగస్ పెన్షన్లు ఉన్నట్టు పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది క్షేత్ర స్థాయి తనిఖల్లో గుర్తించారు. ప్రతి సచివాలయం పరిధిలోనూ దివ్యాంగుల కోటాలో అనర్హులు పించన్లు పొందుతున్నట్టు గుర్తించారు. బధిరులు సర్టిఫికెట్లతో వికలాంగుల పెన్షన్లు పొందుతున్నారు. లబ్దిదారుల కుటుంబంలో ఎవరికైనా కారు ఉన్నా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వం నిర్దేశించిన దాని కంటే పొలం ఎక్కువగా ఉండటం వంటి అంశాలను గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మూడునెలల్లో అనర్హులను గుర్తించాలని, విచారణ జరిపి వాటిని రద్దు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# టీడీపీలోకి మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని !

### సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరే అవకశం



**అమరావతి,డిసెంబర్17:** వైసీపీ మాజీ నాయకుడు, మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని రాజకీయం యూటర్న్ తీసుకుంది. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఏలూరు నుంచి పోటీ చేసి ఓడిపోయిన నాని.. ఇక రాజకీయాలకు దూరంగా ఉంటానని చెబుతూ. ఎన్నికలు జరిగిన రెండు మాసాలకే సంచలన ప్రకటన చేశారు. ఇదే సమయంలో వైసీపీకి కూడా ఆయన రాజీనామా చేశారు. అయితే.. అనుకున్నట్టుగా అయితే.. ఆయన వ్యవహరించలేదు. మళ్లీ రెండు మాసాలు ముగిసే సరికి యూటర్న్ తీసుకున్నారు. తాజాగా టీడీపీలోకి ఆళ్లనాని ఎంట్రీ ఇవ్వనున్నారు. బుధవారం సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నట్టు నాని వర్గం చెబుతోంది. దీనిపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా మౌనంగా ఉన్నారు. వాస్తవానికి గత నెలలోనే నాని టీడీపీలోకి వస్తున్నట్టు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ, ఆయన రాలేదు. దీనికి కారణం.. స్థానికంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆళ్ల వ్యవహారంపై ఆగ్రహంతో ఉండడమే. వైసీపీ హయాంలో టీడీపీ నాయకులపై ఆయన కేసులు పెట్టించారన్న వాదన ఉంది. దీంతో ఆళ్ల నాని సైకిల్ ఎక్కేందుకు స్థానిక నాయకులతోపాటు.. ఎమ్మెల్యే బడేటి చంటి కూడా.. వ్యతిరేకించారు. ఈ క్రమంలో కొన్నాళ్లపాటు ఆళ్ల నాని మౌనంగా ఉన్నారు. ఇక, ఇటీవల సీఎం చంద్రబాబు రంగం లోకి దిగి..అందరూ కలిసిమెలిసి పనిచేయాలని, పార్టీ నాయకులకు సర్దిచెప్పారని, పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆయన ఆదేశించారు. దీనికి దాదాపు నాయకులు ఓకే చెప్పడంతో ఇప్పుడు ఆళ్ల నాని టీడీపీ ఎంట్రీకి ఇబ్బందులు లేకుండా పోయాయని తెలుస్తోంది. కాపు సామాజిక వర్గానికి చెందిన ఆళ్ల నాని వివాద రహితుడుగా వ్యవహరించిన మాట వాస్తవం, రాష్ట్రంలో కరోనా వచ్చినప్పుడు ఆయనే ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారు. సమర్థవంతంగా పనిచేశారని.. కేంద్రంతో నూ మెప్పు పొందారు. ఆ తర్వాత.. తన సొంత నియోజకవర్గంలో గాలి కలుషితమై..పలువురు మృతి చెందిన ఘటన సమయంలోనూ మంత్రిగా ఆళ్ల నాని పలు చర్యలు తీసుకున్నారు. అయితే.. రెండున్నరేళ్ల తర్వాత.. తన సేవలను గుర్తించకుండా.. జగన్ పక్కన పెట్టి.. విడదల రజనీకి ఈ బాధ్యతలు అప్పగించడంతో ఆళ్ల నాని అప్పటి నుంచి వైసీపీపై ముభావంగా ఉన్నారు. తొలుత జనసేన లోకి వెళ్లాలని అనుకున్నా.. పవన్ కల్యాణ్ సూచనలతో టీడీపీ వైపు మొగ్గు చూపినట్టు కొన్నాళు గా ప్రచారం జరుగుతోంది. ఎట్టకేలకు ఆళ్లనాని రాజకీయంలో కీలక మలుపు అయితే చోటు చేసుకుంటోంది. దీనిని ఆయన ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్తారో చూడాలి.

# వేగవంతంగా కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తనాజి వాకడే**

**కల్వర్టు నిర్మాణ పనులు పురోగతి పరిశీలన**



**తొలి సమయం హన్మకొండ / డిసెంబర్ 17**

వేగవంతంగా కల్వర్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హన్మకొండ పరిధి లో స్మార్ట్ సిటీ నిధులతో జవహర్ నగర్ కల్వర్టు, రాజాజీ నగర్ కల్వర్టు, అజర హాస్పిటల్ ప్రాంతం లో నిర్మిస్తున్న కల్వర్టులను కమిషనర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కల్వర్టులకు సంబంధించిన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నందున మిగిలిన పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ సంతోష్ బాబు, డి ఈ రవి కిరణ్, ఏ ఈ సతీష్ స్మార్ట్ సిటీ పీఎంఈ భాస్కర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షిప్‌లో 1320 టన్నుల పీడీఎస్ బియ్యం

**కాకినాడ పోర్టులోని స్టెల్లా నౌకలో గుర్తింపు**

**కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కీలక ప్రకటన**

**రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంపై చర్యలు**

**కాకినాడ,డిసెంబర్ 17**

కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంపై కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కీలక ప్రకటన చేశారు. స్టెల్లా నౌకలో 1320 టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. గత 29న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును పరిశీలించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అధికారులతో పీడీఎస్ బియ్యం ఉన్న స్టెల్లా నౌక పరిశీలించారు. ఈ వ్యవహారం సంచలనం అవ్వడంతో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. దీంతో అధికారులు రంగంలోకి దిగారు. కాకినాడ పోర్టు రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కలెక్టర్ షాన్ మోహన్ మంగళవారం మీడియాతో మాట్లాడారు. గత నెలలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్టెల్లా నౌకను పరిశీలించిన అనంతరం 5 విభాగాల అధికారులు బృందం ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందం 12 గంటల పాటు స్టెల్లా షిప్‌లోని 5 కంపార్ట్‌మెంట్లలో తనిఖీలు నిర్వహించింది. మొత్తం 12శాంపిల్స్ సేకరించారు. ఈ షిప్‌లో దాదాపు 4 వేల టన్నుల బియ్యం రవాణా అవుతున్నాయన్నారు. వీటిలో 1,320 టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నట్టు నిర్ధరించామన్నారు. సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ బియ్యం ఎగుమతి చేస్తున్నట్టు విచారణలో తేలిందన్నారు. వాళ్లు ఎక్కడి నుంచి బియ్యం తీసుకొచ్చారు, ఎక్కడ నిల్వ చేశారు అనే దానిపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందన్నారు. కాకినాడ పోర్టులోని స్టెల్లా నౌకలో 1,320 టన్నుల రేషన్ బియ్యాన్ని అన్‌లోడ్ చేయించి సీజ్ చేస్తామని కలెక్టర్ షాన్ మోహన్ ప్రకటించారు. పోర్టులో ఇంకా 12 వేల టన్నుల బియ్యం లోడ్ చేయాల్సిన ఉందన్నారు. వీటిలో పీడీఎస్ బియ్యం లేవని నిర్ధారించాకే లోడింగ్‌కు అనుమతిస్తామన్నారు. కాకినాడ యాంకరేజ్ పోర్టు, డీప్ సీ వాటర్ పోర్టులో కూడా మరో చెక్‌పోస్టు ఏర్పాటు చేశామన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా నిఘా పెట్టామన్నారు. ఒక్క గ్రాము పీడీఎస్ బియ్యం కూడా దేశం దాటకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటామన్నారు. స్టెల్లా షిప్‌ను ఎప్పుడు విడుదల చేయాలనే దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. నిజాయితీగా రైస్ బిజినెస్ చేసే వారికి ప్రభుత్వం నుంచి మద్దతు ఉంటుందన్నారు. వ్యాపారులు, కూలీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. నవంబర్ 27న కాకినాడ పోర్టులో స్టెల్లా షిప్‌లో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ పోర్టులోకి వెళ్లి పరిశీలించారు. ఆయన అధికారికంగానే 640 టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నవంబర్ 29న కాకినాడ వచ్చారు. ఆయనతో పాటు సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కూడా తీసుకొచ్చారు. సౌత్ ఆఫ్రికాకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్న స్టెల్లా ఎల్ పనమా షిప్‌ను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

# కూటమి మంత్రుల పనితీరుపై నివేదిక సిద్ధం

**మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు నివేదిక**

**100 రోజుల పనితీరుపై ఆరా**

**పెద్దగా ఫోకస్ చేయని శాఖల గుర్తింపు**

**అమరావతి,డిసెంబర్17:** కూటమి ప్రభుత్వంలో మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు నివేదిక రెడీ చేసుకున్నారని సమాచారం. సచివాలయంలో ఏ శాఖ ఉన్నతాధికారిని కలిసినా.. నివేదిక రెడీ అయిందనే చెబుతున్నారు. వాస్తవానికి రాష్ట్రంలో కూటమి సర్కారు ఏర్పడిన తర్వాత.. 100 రోజుల్లోనే మంత్రులకు సంబంధించిన నివేదికను విడుదల చేస్తామని.. మంత్రుల పనితీరుపై మథనం చేస్తామని అప్పట్లో చంద్రబాబు చెప్పారు. అయితే.. 100 రోజుల సమయంపై మంత్రులు ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థలు కుప్పకూలాయని మీరే చెబుతున్నారు.. ఇప్పుడు వాటిని సరిదిద్దేందుకు తమకు కూడా సమయం ఇవ్వాలని వారు అభ్యర్థించారు. ఈ క్రమంలోనే చంద్రబాబు.. 6 మాసాల గడువు ఇచ్చారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో మరోసారి ప్రోగ్రెస్ రిపోర్టుపై చర్చ సాగింది. దీనిపై పలువురు మంత్రులకు చంద్రబాబు సూచనలు కూడా చేశారు. ఎట్టి పరిస్థితిలోనూ ప్రోగ్రెస్ రిపోర్టును విడుదల చేయాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. దీనికి సంబంధించి గడువు కూడా విధించారు. ఈ క్రమంలోనే తాజాగా మంత్రుల పనితీరుపై నివేదిక రెడీ అయిందని సమాచారం. దీనిలో మంత్రులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, నారాయణలు ముందు జాబితాలో ఉండగా.. తర్వాత వరుసలో కొలుసు పార్థసారథి, బీసీ జనార్దన్‌రెడ్డి, మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఉన్నట్టు తెలిసింది. ఇక, పెద్దగా ఫోకస్ చేయని శాఖలుగా.. కూడా కొన్ని ఉన్నాయని తెలుస్తోంది. వీటిలో కార్మిక శాక ముందు వరుసలో ఉన్నట్టు సమాచారం. ఇటీవల కాలంలో మంత్రి సుభాష్ అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సహజంగానే ఆయన చివరి వరుసలో ఉంటారని అందరూ అనుకున్నారు. కానీ, ఆయన కన్నావెనుక బడిన ఓ మంత్రి ఉన్నారని.. ఆయన సీనియర్ నాయకుడు, గతంలోనూ మంత్రిపదవిని అలంకరించారని చెబుతున్నారు. ఇక, మహిళా మంత్రుల్లో సవిత దూకుడుగా ఉన్నట్టు ముఖ్యమంత్రి భావిస్తున్నారు. దీంతో మహిళా మంత్రుల్లో ముగ్గురిలో సవిత తొలిజాబితాలో ఉండడం గమనార్హం. ఈ నివేదికను సంక్రాంతికి ముందే విడుదల చేయనున్నట్టు పార్టీ వర్గాలు కూడా చెబుతున్నాయి.

# సిపిఐ పార్టీ సభ్యత్వ సేకరణలో భాగస్వాములు కావాలి : బత్తుల బాబు

**తొలి సమయం, కరీంనగర్, డిసెంబర్ 17**

మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్ట్ సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సమావేశం కామ్రేడ్ పుట్ట సంపత్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,మండల ఇంచార్జ్ కామ్రేడ్ బత్తుల బాబు హాజరై రిపోర్టు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ సభ్యత్వ సేకరణలో భాగస్వాములు కావాలని అన్నారు.జిల్లా కార్యవర్గ సమావేశాల నిర్ణయాలు అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫిని పూర్తి స్థాయి లో ఎలాంటి అడ్డంకులు లేకుండా మాఫిచేయాలని,రైతు భరోసా ఇవ్వాలని,నిరుపేద కూలీలకు 12వేలు ఇవ్వాలని, పెంచుతామన్న పెన్షన్లను పెంచాలని,మహాలక్ష్మి పథకం లో మహిళలకు 2500 ఇస్తానని వాగ్దానం చేశారనీ, వాటిని అమలు చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు.

పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న వాడ వాడ ల,ఎర్రజెండాలు ఎగురవేయాలని,ర్యాలీలు తీసి,సభలు,సమావేశాలు నిర్వహించాలని తీర్మానం చేశారు.డిసెంబర్ 30 న నల్లగొండ లో శత జయంతి ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని,2025 సభ్యత్వం పునరుద్దరించాలని అదనంగా సభ్యత్వం పెంచాలని గ్రామాల వారిగా క్యాంపు లు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ దొనికెన అనిల్,మండల కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఒజ్జ కొమురయ్య,జడల రాజేశం,ఒడ్నాల వెంకటేష్,భాషవేణి శ్రీనివాసు,నలువాల రవి,కొమ్ముల సమ్మయ్య లు పాల్గొన్నారు.



## కలిపాక, ముత్తారం గిరిజన పాఠశాలలో ఉపాధ్యాయులు ఎక్కడ..?




**తొలి సమయం,ములుగు డిసెంబర్ 17**

ములుగు జిల్లా వెంకటాపురం మండల లోనీ ఉన్నటువంటి కలిపాక , ముత్తారం గిరిజన ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ అధ్యక్షతన సమావేశం ఏటూరు నాగారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి,హాజరు అయి మాట్లాడుతూ గతంలో అధికారులకు తెలియజేసిన గాని ఇప్పటివరకు ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక పేద,మధ్యతరగతి,విద్యార్థులు చదువుకోలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు.అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని,గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కాపాడవల్సిన బాధ్యత ఎవరిదని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా సీత్తశుద్ధితో కలిపాక, ముత్తారం లో ఉన్న విద్యార్థులకు ఉపాధ్యాయులను నియమించకపోతే ఈనెల 23వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆ గ్రామంలో ఉన్న విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు జాతీయ రహదారి పైన రాస్తరోక చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అశోక్, కోయిల బాలు, నాయకులు కుమ్మరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## రెండో రోజు దీక్షలను ప్రారంభించిన ఏఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్

**ఆదివాసులు సాగు చేస్తున్న భూమికి పట్టాలు ఇవ్వాలి**

**పోలీస్ అధికారులు సిఆర్పిసి 145 సెక్షన్ ఎత్తివేయాలి**




**తొలి సమయం, ములుగు వెంకటాపురం, డిసెంబర్ 17**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రిలే నిహార దీక్షలు రెండో రోజు కు చేరుకున్న నేపథ్యంలో ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ రెండో రోజు దీక్షలను ప్రారంభించారు. కొమరం భీం కాలనీ ఆదివాసి సాగు చేస్తున్న భూమిపై సి అర్ పి145 సెక్షన్ పెట్టి ఆదివాసి కుటుంబాలను చిన్నాభిన్న చేస్తున్నారని,ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని ఆయన ఆరోపించారు.జి ఎస్పీ చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయక పోవడం వల్లనే ఆదివాసీలు రోడ్డు ఎక్కాలసిన దుస్థితి దాపరించ్చిందని అన్నారు. సాగులో ఉన్న భూములను గిరిజనేతరులు కుట్ర చేసి అధికారులను తప్పు త్రోవ పట్టిస్తున్నారన్నారు. అధికారులు విజ్ఞతతో అలోచించి న్యాయం చేయాలని కోరినారు. ఎల్ టి ఆర్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇసుకర్యాంపు పై అసత్య ఆరోపణలు నమ్మొద్దు

**మాజీ జెడ్పిటిసి ఇర్పా శాంత**

**తొలి సమయం, చర్ల, డిసెంబర్ 17**



చర్ల మండలంలోని కొయ్యూరు గ్రామంలో మంగళవారం మాజీ జెడ్పిటిసి ఇర్పా శాంతా తమ నివాసంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశంలో ఇర్పా శాంతా మాట్లాడుతూ శ్రీ సిరిరాజు మహిళా సొసైటీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని అది సరి కాదు అన్నారు. 2020 సంవత్సరంలో సార్లమ్మ సొసైటీ పేరున ఇసుక ర్యాంపుకు దరఖాస్తు చేసుకున్నామని ఆ దరఖాస్తు కి ఇసుక రాంప్ మంజూరైనప్పటికీ సరైన సభ్యులు లేకపోవడం వలన అప్పటి ఇసుక ర్యాంపు నిలిచిపోయిందని తరువాత చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదని ఈ ఏడాది శ్రీ సిరిరాజు మహిళా సొసైటీ పేరున 329 మంది సభ్యుల అందరి అనుమతితో ఇసుక ర్యాంపుకి దరఖాస్తు చేసుకున్నామని దానికి సంబంధించిన పత్రాలు అన్ని తమ వద్ద ఉన్నాయని చూపించడం జరిగింది. చాలా సంవత్సరాలుగా ఇక్కడ ఉన్న ఈ ప్రాంతవాసులు ఇసుక ర్యాంపుకే కృషి చేస్తున్నారని ఇక్కడ ఇసుక ర్యాంపు వచ్చినట్లయితే వారికి కూడా జీవనోపాధి ఉంటుందని లక్ష్యంతో కొయ్యురు గ్రామ పంచాయతీ పరిధిలోని చీమలపాడులో శ్రీ సిరిరాజు మహిళా సొసైటీని ఏర్పాటు జరిగి చేయడం జరిగిందని అన్నారు .అనేక సార్లు అధికారులకి ఇసుకర్యాంపు కి వినతి పత్రాలు ఇవ్వటంతో ఇసుక ర్యాంపు మంజూరు అయిందని దీనిని కొంతమంది జీర్ణించుకోలేక అసత్య ప్రచారం చేస్తున్నారని ఈ అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఇర్పా శాంత గ్రామ పెద్దలు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మా కమిటీలను వెంటనే రద్దు చేయాలి

**పార్టీలకతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించాలి**

**కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇళ్లను మాయం చేసిన మాజీ ముఖ్యమంత్రి**

**భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్**

**తొలి సమయం, కరీంనగర్ డిసెంబర్ 17**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్నా ఇందిరమ్మా ఇల్లు. పార్టీల కతీతంగా నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందించాలని భీమ్ దేవరపల్లి బిజెపి మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. భీమదేవరపల్లి మండలంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందాలని గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకంలో బాగంగా తెలంగాణకు 2 లక్షల ఇళ్లను మంజూరు చేస్తే, కనీసం బి.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రభుత్వం వాటి ని నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తామని, ఇందిరా గాంధీ జపం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆవాస్ యోజన పథకం ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లగా నామకరణం చేయడానికి సిగ్గుండాలాన్నారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీస్తామని ప్రకటించి , నేడు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ పేరిట రాజకీయ డ్రామాలు చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేస్తున్నట్టు కనబడడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుపేద అర్హులైన పేదలకు ఇల్లులు కలగానే మిగిలే పరిస్థితి కనబడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేసి ప్రభుత్వ అధికారుల ఆధీనంలోనే అర్హులైన పేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించేలా చూడాలని భీమదేవరపల్లి భారతీయ జనతా పార్టీ మండల శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు.

## వనవాసి పరిషత్ విద్యార్థులకు రగ్గులు వితరణ



**తొలి సమయం, చర్ల డిసెంబర్ 17**

చర్ల మండలంలో గల వనవాసి కల్యాణ పరిషత్ లోని విద్యార్థులకు చర్ల వాస్తవ్యులు చింతలపూడి రామకృష్ణ - లక్ష్మి దంపతుల మనవడు హైదరాబాద్ వాసి శిరికోటి ఉపేందర్ - రవళిక దంపతుల ద్వితీయ వివాహ వార్షికోత్సవం సందర్భంగ రగ్గులను పంపిణీ చేసారు. మంగళవారం స్దానిక వనవాసీ నిలయంలో జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ దంపతులు విద్యార్దులకు రగ్గులను అందచేసారు. ఈ సందర్భంగా వారు విద్యార్దులను ఉద్దేసించి మాట్లాడారు. క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్దితికి చేరుకోవాలన్నారు. ఇక్కడి విద్యార్దుల క్రమ శిక్షణ తమను ఎంతో ఆకట్టుకున్నదని అన్నారు. వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ విద్యార్దులకు రగ్గులను అందచేసిన ఉపేందర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిలయ కమిటీ సభ్యులు గొంది శోభన్ బాబు, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్ బాబు, గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి

**అంబేద్కర్ విగ్రహానికి వితిపత్రం అందజేత**

**పాల్గొన్న చర్ల బిఆర్ఎస్ మండల కమిటీ**

**తొలి సమయం, చర్ల, డిసెంబర్ 17**



చర్ల మండలంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానె రామకృష్ణ ఆదేశాల మేరకు చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహానికి వినతిపత్రం ను సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరాచక ప్రభుత్వ పాలనని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.చెయ్యని తప్పునకు,కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం తీసుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వంని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతా నాగబాబు బిసి సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు,ఎస్టీ సెల్ అద్యక్షులు తుర్రం రవి కుమార్,ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు,చర్ల టౌన్ యూత్ కార్యదర్శి కుక్కడప్పు సాయి,పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లబ్బాయి,కేప గణేష్, అంబోజీ సతీష్, సృజన్,ఆర్ఎంపి రాజు, తోట మల్ల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**తొలి సమయం, కరీంనగర్ డిసెంబర్ 17**

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో మంగళ వారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య మాట్లాడుతూ.. లఘుచర్ల రైతులపై అక్రమ కేసు పెట్టి రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం రైతులను నిర్బంధించి రైతు చేతులకు బీడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటే కేసులు పెట్టి జైల్లో నిర్బంధించడమా,దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతులకు బీడీలు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతోందనీ, ఇది ప్రజా పాలన లేక రాక్షస పాలన అని,విగ్రహాల మీద హైడ్రా మీద కాదు ఎలక్షన్ లో ఇచ్చిన హామీల మీద దృష్టి పెట్టాలనీ100 రోజుల్లో అమలు చేస్తానన్న హామీలు చెయ్యకపోవడం సిగ్గుచేటనీ, రైతులకు రెండు లక్షల రుణమాఫీ,వృద్ధులకు వికలాంగులకు పింఛన్ పెంచలేదు,కల్యాణ లక్ష్మి కి తులం బంగారం ఇస్తానని ఇవ్వలేదనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తొంట ఓదెలు,మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దిపడిగ రవీందర్ రెడ్డి,పైడిపల్లి రవీందర్ గౌడ్,శంకర్ నాయక్, పూనం కొమరయ్య,తోడేటి అశోక్,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్లుజే జిల్లా కార్యవర్గ సభ్యునికి సన్మానం



**తొలి సమయం కరీంనగర్, డిసెంబర్ 17**

మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన సారబుడ్ల రాజిరెడ్డి ఇటీవల జరిగిన కరీంనగర్ జిల్లా టీయూడబ్లుజే ఎన్నికల్లో జిల్లా కార్యవర్గ సభ్యునిగా మెజారిటీతో గెలుపొందారు.ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాలతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ మండల రిపోర్టర్ల సంక్షేమం కోసం తనవంతుగా కృషి చేస్తానని,సమస్యల పరిష్కారం, ఇండ్ల స్థలాల కోసం కృషి చేస్తానని అన్నారు.ఇక్కడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గట్టయ్య,వెంకట్ రెడ్డి,అనగోని తిరుపతి,మొలుగూరి తిరుపతి,వేణు, నమిండ్ల రాజేశ్వర్ రావు,అనపురం రమేశ్,రాజబాబు,రాజ్ కుమార్,సంతిష్, తిరుపతి, తలారి విష్ణు,వినయ్ కుమార్,ఎండీ రఫి,వైష్ణవ్,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## నరేగా పనులు పై సమీక్ష

**తొలి సమయం, కరీంనగర్, డిసెంబర్ 17**



మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ యాదగిరి, ఉపాధి హామీ అదనపు ప్రాజెక్ట్ అధికారి, కృష్ణ ల ఆధ్వర్యంలో నరేగ పనులపై సమీక్ష నిర్వహించారు.ఇక్కడ,ఎమ్పీఓ బషీరోద్దీన్,ఏపీఓ రాని,ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న ఆదివాసి రైతులకు పట్టాలివ్వాలి

**ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**

**తొలి సమయం, ములుగు వెంకటాపురం డిసెంబర్ 17**




మంగళవారం నాడు ములుగు జిల్లా వెంకటాపురం మండలం రామచంద్రపురం గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షనలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం అనేక సంక్షేమ చట్టాలను రూపుందించారు. అయినప్పటికీ ఆచరణలో ఈ చట్టాలన్నీ ఘోరంగా విఫ్లమయ్యాయి అని వాపోయారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధి చేసే క్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసుల పోడు భూములపై ఆదివాసులకు హక్కు కల్పించమని అడిగితే ఫారెస్ట్ అధికారులతో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దౌర్జన్యంగా దుర్మార్గంగా వ్యవహరించి పోడు భూములను నుంచి గెంటివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామచంద్రపురం, ముత్తారం, తిప్పాపురం,సీతారాంపురం గ్రామాలలో ఆదివాసులు సాగు చేస్తున్న పోడుపోములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడకం రమేష్ ,కుమ్మ సురేష్ కోర్స సారయ్య, తాటి శ్రీను, సోడి రాజు, మడకం దేవి, కుంజ జానకి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు ఛైర్మన్‌గా నారా లోకేష్

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా మండలిని పునర్ వ్యవస్థీకరిస్తూ ఏపీ రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటర్ బోర్డుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఛైర్మన్‌గా, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వైస్ ఛైర్మన్‌గా ఉండనున్నారు. ఇక బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యులుగా కళాశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, పాఠశాల విద్య, సాంకేతిక విద్య ఉపాధి-శిక్షణ శాఖ, తెలుగు అకాడమీ డైరెక్టర్లు, సెకండరీ విద్య బోర్డు కార్యదర్శి, సార్వత్రిక విద్యా పీఠం కార్యదర్శులు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌ను రాష్ట్ర సర్కార్ నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

## ట్రాన్స్ జెండర్ లను ప్రభుత్వం ఆదుకోవాలి

### దండు సారిక అలియాస్ సారయ్య



**తొలి సమయం, ఇల్లందు డిసెంబర్ 17:**
గత ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ ర్లను అభ్యున్నతి కోసం పట్టించుకోలేదని సీఎం రేవంత్ ప్రభుత్వం హిజ్రాల అభివృద్ధి కోసం పట్టించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన దండు సారిక (సారయ్య) తెలిపారు.. ఇల్లందులో హిజ్రాల తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆకాంక్షిస్తూ తాను తొలిసారిగా మేడారంలో పూజలు నిర్వహించాలని తెలిపారు. పలు రాష్ట్రాల్లో హిజ్రాలకు పెన్షన్ వంటి అవకాశాలు కల్పిస్తూ ఉంటే మన రాష్ట్రంలో కనీసం రేషన్ కార్డు, గుర్తింపు కూడా లేకుండా ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొంతమంది బిక్షాటన చేస్తూ గౌరవంగా జీవనం సాగిస్తూ వారికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలన్నారు. తమకు ఓటు ఉన్న కేవలం రాజకీయాల్లో ఓటు ప్రాధాన్యత గానే గుర్తిస్తున్నారని ఎంతోమంది సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని హిజ్రాలకు ఇంటి సౌకర్యం పెన్షన్ జీవన ఉపాధి సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరారు.

### లగచర్ల రైతుల పై ప్రభుత్వ చర్యలు

## రాజ్యాంగ వ్యతిరేకం



**తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్17:**
లగచర్ల రైతులకు పై ప్రభుత్వ చర్యలకు నిరసన తెలుపుతూ..బిఆర్ఎస్ శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లగ్గా చర్ల రైతులను కాపాడాలని. రైతన్నల భూములను బలవంతంగా లాక్కోవడం అమానుషం అన్నారు. ఒకసారి ఫార్మా కంపెనీ అని రెండవసారి ఇండస్ట్రియల్ క్యారడరని చెబుతూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేకి అన్నారు భూములను ఆదానికి లేదా అల్లుడికి వప్పజెప్పే కుట్రలో భాగంగానే సి ఏం లగచర్ల వివాదానికి తెర లేపాడని అన్నారు, కొడంగల్ నియోజకవర్గాన్ని తన జాగీర్గా భావిస్తున్నాడని సి ఏం విధానం పై ఆరోపణలు చేశారు, పది నెలల నుండి భూములు ఇవ్వమని. జీవనాధారంపై దెబ్బ తీయడాన్ని నిరసిస్తూ అనేక పద్ధతుల్లో తెలియజేశారని అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన కానుండి రాజ్యాంగాన్ని కాలరాస్తోంది అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్ నాయకులు తేల్లశ్రీనువాస్ పాషా,మార్నెని రఘు బోడ లక్ష్మణ్ అశోక్, పృద్వి రాజ్,ఏలెందర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### బడిలో ఉండాల్సిన పిల్లలు

## ఆస్పత్రి పడకలపై ఉన్నారు..

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 17:** కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలన్నీ అధ్వాన్నంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బడిలో ఉండాల్సిన పిల్లలు.. అనారోగ్యంతో ఆస్పత్రి పడకలపై ఉంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చోటు చేసుకున్న ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థిని ప్రాణాల మీదికి తెచ్చింది. మార్చి నుంచి నవంబర్ వరకు లక్ష్మీ భవానీ కీర్తి అనే విద్యార్థిని 15 సార్లు ఎలుకలు కొరికితే అధికారులు ఏం చేసున్నట్లు? అనేక సార్లు ఆస్పత్రికి వచ్చినా ఎందుకు సరైన వైద్యం అందించలేదు. తీవ్ర అనారోగ్యం పాలై మంచం పడితే అధికారులు ఏం చేస్తున్నట్లు? ఇది అత్యంత అమానవీయ ఘటన అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనేకసార్లు రేబిస్ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల కాళ్లు చచ్చు పడిపోయిన దారుణమైన పరిస్థితి. గురుకులాల్లో ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే, గురుకుల బాటతో పేరుతో ఒక్కరోజు ప్రచారం చేసి చేతులు దులుపుకున్నారు.


# జర్నలిస్ట్‌లవి లైసెన్స్డ్ భూ పోరాటాలు

**- బీపీల్ పేరుతో జిల్లా కేంద్రంలో ఇతర మండలం, జిల్లాకు చెందిన వారికి ఇవ్వకూడదు**

**అని తెలిసి కూడా అధికారుల అత్యుత్సాహం వెనుక దాగివున్న దాహం మతలబు ఏమిటో?**

**అధికారులకు నచ్చుతే జర్నలిస్ట్ ముసుగేసి అక్రి డేషన్ కార్డు లేకున్నా, ఇండ్ల ప్లాట్స్ ఇవ్వడం వెనుక ఉన్న తతంగం ఏమిటి!**

**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్:**
నిజమైన జర్నలిస్ట్ ల మనుగడ పై దెబ్బ గొట్టొచ్చు! ఎన్నడు లేని రూల్స్ పెట్టి ప్రశ్నించే జర్నలిస్ట్ లను అధికారులు వేధించవచ్చు! అధికారులకు నచ్చుతే వర్కింగ్ జర్నలిస్ట్ కాకున్నా, ఏనాడు ఫీల్డ్ మీద కనిపించనోడికి, అక్రిడేషన్ కార్డ్ లేనోడికి దర్జాగా జర్నలిస్ట్ కాలనీ లో ఇంటిస్థలం ఇవ్వొచ్చును.. ఆగమేఘాల పై డోర్ రిజిస్ట్రేషన్ ఇవ్వొచ్చు.. ఇందిరమ్మ ఇండ్ల పేరున డబుల్ బెడ్ రూమ్ ఇవ్వొచ్చును వెరసి ఈ కథనం యొక్క సారాంశాన్ని జర్నలిస్టుల ముసుగులో లైసెన్సుడు భూ పోరాటం అనవచ్చునేమో!..
పేదోళ్ల కు సుమారు మూడు సంవత్సరాలనుండి పోరాటం చేసినా సాధ్యం కాని ఇండ్ల జాగలు జర్నలిస్ట్ ల పేరున బిపిఎల్ ముసుగులో అధికారుల, ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో చిటికలో జర్నలిస్ట్ ల భూపోరాటం విజయవంతం కావడం పై ఆసక్తి కరమైన చర్చకొనసాగుతోంది..ఇదే కాలనీ పక్కనే ఉన్న సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న భూ పోరాటంలోని యువత పోరాటలకు స్వస్తి చెప్పొచ్చు,జర్నలిస్ట్ లను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో సులభ మార్గం లో ఇండ్ల ప్లాట్స్ కోసం ఎదో ఒక సంస్థ కార్డు కొనుక్కొని జర్నలిస్ట్ ల అవతారం ఎత్తవచ్చును అనుమానాలకు తావిస్తోంది...ఇటీవల మానుకోట లో 58 మందికి గత ఓ కలెక్టర్ జర్నలిస్ట్ ల పై ప్రేమ పుట్టుకొచ్చి రాష్ట్రం లో ఎక్కడా లేని జీవో తయారు చేసారు. 58 మందిని సెలెక్ట్ చేసారు, బీపీఎల్ పేరుతో వర్కింగ్ జర్నలిస్ట్ లు కాని వాళ్లకు అక్రిడేషన్ లేని వాళ్లకు కలెక్టర్ ఆఫీస్ సమీపంలో విలువైన భూములను 80గజాలు ఇవ్వాల్సి కాడ అడ్డు అదుపులేకుండ ప్లాట్స్ సొంతం చేసుకున్నారు.అధికారుల తీరుపై, జర్నలిస్ట్ ల ముసుగులో జరుగుతున్న దందా పై పలుకదనాలు వివిధ పేపర్స్ రాసాయి..ఆ వార్తలను చెత్త బుట్టలో వేశారు.. బీపీఎల్ పేరున తీసుకున్నాం మాకు జర్నలిస్ట్ లకు సంబంధం ఏమిటి? అనే ద్వంద వాదన కూడా వినపడుతోంది.. ఆ విదంగా కూడా జిల్లా కేంద్రం లో ఆధార్ కార్డు లేనోళ్ళకు ఇండ్ల ప్లాట్ ఇవ్వకూడదు అనే సోయి అధికారులకు రాక పోవడం వెనుక ఉన్న మతలబు అర్ధం కాని చిదంబరం రహస్య తెలువనిది కాదు..
పాపం కమ్యూనిస్ట్ లు వేసుకున్న గుడిసెలు గత 4ఏళ్లుగా ఎండా వానల్లో తడిశారు చలికి వణుకు తున్నారు పోలీస్ లు గుడిసెలు కూల్చేశారు వాళ్లకు ఇంతవరకు సాధ్యం కాని కాలనీ, సమీపంలో నే జర్నలిస్ట్ లకు మాత్రం




మానుకోట జర్నలిస్టుల్లో
అగ్గి రాజేసింది ఎవరు..
- జర్నలిస్ట్ సంఘాలా...! అధికారులా..

ఎంచక్కా మున్సిపాలిటీ బోర్ వేపించారు, డోర్ రిజిస్ట్రేషన్ కూడా త్వరలో ఇస్తున్నారు.ఇక్కడ 100గజాల జాగా కనీసం 10లక్షలు ఉంటుంది అని అంచనాలు ఉన్నాయి.. జర్నలిస్టులు కాని వారు కనుక ప్లాట్స్ సంపాదించడానికి జరిగిన తతంగం మొత్తం జిల్లా కేంద్రం లో వైరల్



అవుతోంది అనేది సమాచారం.
నామ్స్ కు విరుద్దంగా ఏర్పడుతున్న నూతనంగా ఏర్పడుతున్న జర్నలిస్ట్ కాలనీ లో జిల్లా లోని వేరు వేరు మండలాలకు చెందిన వారు ఉన్నారు, వేరు వేరు జిల్లాలో వేరు వేరు మండలాల్లో జర్నలిస్తుల పే రున ప్లాట్స్ దోచుకున్న వాళు ళ్ల ఉన్నారు. బిఆర్ ఎస్ సర్కారులో భార్యలపేరున డబుల్ బెడ్ రూమ్ కొట్టేసిన వారు ఉన్నారు. ఈ కాలనీ లో ప్లాట్స్ లబ్ధిదారుల్లో పొద్దస్తమానం జిల్లా చుట్టూ ప్రక్కల సెటిల్ మెంట్స్, కుటుంబ తాగాదాలు,భూ తాగాదాలు భార్య భర్తల తగాదాలు రకరకాల దందాలు చేసుకొని రాత్రి పూట బి పి ఏల్ కింద ఇచ్చిన ఇంట్లో దర్జాగా షెల్టర్ లో హారామ్ గా ఓ రోజు ఉండొచ్చు, అనే ఫేక్ జర్నలిస్ట్ లు కూడా ఇదే కాలనీ ఉన్నారు అనే టాక్ వైరల్ కావడం విశేషంగా ఆసక్తి కనపరస్తోంది. 58మందిలో ఫీల్డ్ మీద కనపడకుండా అన్య వృత్తుల్లో ఉంటూ. చుట్టపు చూపుతో ఎంటర్ టైన్ చేసేవాళ్ళు ఉండడం గమనార్హం.
ఇటీవల అధికారులు అధికారుల పై ఇంటలిజెన్సీ నివేదికలు ప్రభుత్వం తీసుకుంటోంది అనే వార్తలు వస్తున్నాయి.. అసలు సుప్రీం కోర్టు కూడా జీవో లు ఇవ్వొద్దు అన్నది,అని ఇటీవల చెప్పినట్లుగా తెలుస్తోంది. జెర్నలిస్ట్ ఓ వర్గానికి ఇవ్వడం ఇంకోరికి ఇవ్వక పోవడం రద్దు చేసింది,సుప్రీం కోర్టు లేదు జిల్లా కోర్టు లేదు,మేం వేరు మానుకోట అంటే మజాకా అన్నట్లుఅధికారుల తీరు కొనసాగితోంది
మానుకోట ప్రత్యేక దేశం కాదు. కాని అధికారులు మాత్రం ప్రత్యేక జి ఓ పేరున, బి పి ఏల్ నామ్స్ కు విరుద్దంగా జెర్నలిస్ట్ లకు ఇష్టా రాజ్యాంగా ప్రభుత్వం భూముల్లో ఇండ్ల ప్లాట్స్ మరియు డోర్ రిజిస్ట్రేషన్ ఇవ్వడానికి సంబురాలు వ్యక్తం చేస్తున్నారని, తోటి జర్నలిస్టులు అన్యాయం జరిగిన జర్నలిస్తులు అసహనం వ్యక్తం చేయడం సర్వత్రా చర్చనీయంశాంగా మారింది..కనుక రాష్ట్రం లో ఎక్కడా లేని జి ఓ మానుకోటలో తయారు చేయడం మంచి పరిణామం కాని గత డీపీ ఆర్ వో మరియు ఇద్దరు ఎమ్మార్వో ల కనుసన్నల్లో జరిగిన అక్రమ అవినీతి తాతంగం పై ఇంటలిజెన్సీ వారు కలెక్టర్ కు సమాచారం ఇచ్చి ప్రక్షాళన చెయ్యాలని కోరుకుంటున్నారు..



తొలి సమయం
24 Oct 2024 - Page 2
ఇండ్ల స్థలాల్లో బిపిఎల్ పేరున
చేతివాటం ప్రదర్శించిన అధికారి

### బాయిలో నీళ్లు బజారు బత్తెము

నూతనంగా ఏర్పడుతున్నఈ కాలనీ జర్నలిస్టులకు డోర్ రిజిస్ట్రేషన్ కోసం వన్ సైడ్ షెడ్ వెయ్యాలి. ఇసుక కూడ ఆనంతారం శివారు లోప్రభుత్వం అమ్మకానికి పెట్టిన ఇసుకను తరలించి షెడ్స్ నిర్మాణం చేబడుతున్నారు అని టాక్ వైరల్ అవుతోంది.. అక్కడ ఇసుక ఏమై పోయింది అనే కోణం ల అధికారులు ఎంక్వయిరీ చేయక పోవడం ఏమిటీ అని అని జనం విస్తపోతున్నారు.కనుక నామ్స్ కు విరుద్దంగా ప్లాట్స్ పొందిన జర్నలిస్ట్ ల పై కలెక్టర్ ఆరా తీసి వెంటనే వర్కింగ్ జర్నలిస్టు లు కాని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వర్కింగ్ జర్నలిస్టులు కోరుకుంటున్నారు

## వేములవాడలో ఏనుగుల రాకేశ్‌రెడ్డి శాంతిహోమం

**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 17:** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించడంతో, ఇదే అంశంపై మెజారిటీ ప్రజల విశ్వాసాలను కాపాడటం కోసం, రాజన్న కోడెల విశిష్ఠత కాపాడటం కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో మంగళవారం వేములవాడలో స్థానిక నాయకులతో కలిసి శాంతి హోమం జరిపించినట్లు ఏనుగుల రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. పరమ శివుడు, ఆదిదేవుడు, రుద్రేశ్వరుడు వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించిన పాపానికి, పాప ప్రక్షాళన కోసం, ప్రాయశ్చిత్తం కోసం ఓరుగల్లు ప్రజల తరుపున, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రాజన్న భక్తుల తరుపున, కోట్లాది హిందువుల పక్షాన కేటీఆర్ సూచనలతో వేములవాడలో శాంతి హోమం నిర్వహించినట్లు రాకేశ్ రెడ్డి తెలిపారు. రాజు తప్పు చేసినా, మంత్రి తప్పు చేసినా ఆ ప్రభావం రాజ్యం మీద, ప్రజల మీద కూడా ఉంటుంది. కాబట్టి, ఆ ప్రభావం నుండి రక్షించుకోవడమే మా ఉద్దేశ్యం అని రాకేశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఓరుగల్లు ఒక గొప్ప శైవ క్షేత్రం. అడుగడుగునా శివాలయాలలో విలసిల్లుతున్న గడ్డ, సుమారు 400 ఏళ్లపాటు ఓరుగల్లు రాజధాని కేంద్రంగా పాలన చేసిన కాకతీయులు గొప్ప శివ భక్తులు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101